ప్రజాశక్తి
మంగళవారం 16 ఏప్రిల్ 2024 1
అనంతపురం శ్రీ సత్యసాయి

సమావేశంలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

కూటమి, వైసిపిలను
ఓడిద్దాం

◆ టిడిపి, వైసిపి, జనసేన రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి-శింగనమల

పదేళ్ల పాటు రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయం చేసిన బిజెపి దానికి వంతపాడుతూ పొత్తులోకి వెళ్లిన టిడిపి, జనసేన, ఐదేళ్లుగా రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులపాలుజేసిన వైసిపి అభ్యర్థులను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఇండియా వేదిక నాయకులు పిలుపునిచ్చారు. శింగనమల మండల కేంద్రంలోని దుర్గాంజనేయస్వామి కొండ వద్ద సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ అధ్యక్షతన సిపిఎం శింగనమల నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించార. ఈ కార్యక్రమంలో శింగనమల కాంగ్రెస్ అభ్యర్థి సాకే శైలజానాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, బాలరంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వామపక్ష, లౌకిక ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం మిగతా 3లో

గుంతకల్లు అభివృద్ధిని గాడిలో పెట్టేరా..?

◆ తెరచుకోని స్పిన్నింగ్ మిల్లు

◆ గుంతకల్లు రైల్వే కేంద్రమైనా అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గుంతకల్లు అంటేనే ఒకప్పుడు అభివృద్ధికి నిలయంగా ఉండేది. ఒకవైపు రైల్వే డివిజన్‌తోపాటు, మరోవైపు ఉపాధి పరిశ్రమలు అనేకముండేవి. అటువంటిది క్రమంగా అన్నీ మూతపడుతూ రావడంతో గుంతకల్లు అభివృద్ధి పురోగమనం వైపు కాకుండా తిరోగమనం వైపు ఉంటోంది. అన్ని చోట్లా పాత పరిశ్రమలతోపాటు కొత్తవి వచ్చి చేరుతున్నాయి. కాని ఇక్కడ మాత్రం ఉన్న పరిశ్రమలు మూతపడి కనిపంచకుండా పోతున్నాయి. వాటిని తెరిపిస్తామని పాలకులు ప్రతి ఎన్నికల ముందు ఇచ్చే హామీగా ఉంటోంది.. తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు.

తెరచుకోని స్పిన్నింగు మిల్లు

అసియాలోనే అతిపెద్ద స్పిన్నింగ్ మిల్లు గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు. 1352 మంది వరకు కార్మికులు పనిచేసేవారు. 1954లో ఈ పరిశ్రమ ప్రారంభమైంది. సహకార రంగంలో ఏర్పాడిన ఈ పరిశ్రమ 1991లో మూతపడింది. ఈ పరిశ్రమను తెరిపిస్తామని ఎన్నికల సమయంలో పార్టీలు హామీలను ఇస్తూనే ఉన్నారు. అంతకు మునుపు చంద్రబాబునాయుడు ఇవ్వగా, 2018లో పవన్‌కళ్యాణ్ దీన్ని పరిశీలించారు. ఆ తరువాత వైఎస్‌జగన్మోహన్ రెడ్డి కూడా తెరిపిస్తామని హామీనిచ్చారు. 2019 వైసిపి అధికారంలోకి వచ్చాక కూడా కొంత మంది అధికారులు దీన్ని తెరిపిస్తామని పరిశీలనలు చేశారు. ఇప్పటికీ దీనిపై ఎటువంటి నిర్ణయం జరగలేదు. ఈ ఎన్నికల సమయంలోనైనా దీనిపై నిర్దిష్టమైన హామీ ఏదైనా లభిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. ఇంతటి భారీ పరిశ్రమే కాకుండా పారిశ్రామికవాడలోనున్న అనేక చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కూడా మూతపడ్డాయి. ఇక రైల్వే శాఖకు సంబంధించి కూడా స్లీపర్ కోచ్ పరిశ్రమ మిగతా 3లో

రాజకీయ కోట పెనుకొండ
వార్త సెంటర్ స్ప్రెడ్‌లో..

రాయదుర్గం
మండల పరిషత్ గదులు సీజ్
వార్త 7లో..

తహశీల్దార్ కార్యాలయం వద్ద మట్టి చల్లి నిరసన తెలుపుతున్న మహిళలు

పేదల నిరసనాగ్రహం

◆ ఇళ్లు కూల్చివేతపై తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

◆ మట్టికొట్టి మహిళల ఆవేదన

◆ హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి - సోమందేపల్లి

పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 668లో పేదలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు, పునాదులను అధికారుల అక్రమంగా తొలగించడంపై పేదలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీన పెనుకొండలో ప్రభుత్వ భూములో పేదలు నిర్మించుకుంటన్న ఇళ్లు, పునాదులను అధికారులు జెసిబిలతో కూల్చివేశారు. దీనిపై సోమవారం నాడు నిరసనాగ్రహం కొనసాగింది. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంను వ్యవసాయ మిగతా 3లో

ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద
పటిష్ట భద్రత
కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా అధికారులతో కలిసి 159-పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి, 20 హిందూపురం పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయ సమీపంలోని మిగతా 3లో

స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న కలెక్టర్

18 నుంచి నామినేషన్ల స్వీకరణ

◆ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లాలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నాడు నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల వ్యయ పరిశీలన తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డితో కలిసి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ తేదీన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. అదే రోజు నుంచి నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. నామినేషన్ల దాఖలకు చివరి తేదీ ఏప్రిల్ 25వ తేదీ అన్నారు. 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి గడువు అన్నారు. మే 13వ తేదీ పోలింగ్, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలన్నారు. అన్ని రకాల డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే నామినేషన్లను అనుమతిస్తామన్నారు. చివరి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. మూడు గంటల తరువాత ఒక్క సెకండ్ దాటినా ఎన్నికల మిగతా 3లో

విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

రూ.3.08 లక్షలు సీజ్

అనంతపురం క్రైం : ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తీసుకెళ్తున్న రూ.3.08 లక్షల నగదును టూటౌన్ పోలీసులు, ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో టూటౌన్ సిఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రుషేంద్రబాబు, పోలీసు సిబ్బంది సోమవారం స్థానిక నాయక్‌నగర్ రైల్వే గేటు సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనంతపురానికి చెందిన బి.శివశంకరనాయక్ ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.3.8 లక్షల నగదును తీసుకెళ్తుండగా గమనించి స్వాధీనం చేసుకున్నారు. అయితే నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి

నార్పల : తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, బండారు శ్రావణిశ్రీని భారీ మెజారిటీతో గెలిపించాలని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కేసేపల్లి గ్రామంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల ఆంజనేయులు, పిట్టు రంగారెడ్డి, ఆలం నాగార్జుననాయుడు, ఎర్రినాగప్ప, మోహన్, చంద్రబాబు, లక్ష్మీనాయుడు, కేశవరెడ్డి, పుల్లయ్య, నాగేంద్ర, ఆకుల అనిల్, ఆకుల రవితేజ, రామాంజులరెడ్డి, శ్రీరాములు, నాగరాజు, నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, జాఫర్, రాజన్న, ఆది, నరసింహ, జీవా, పిఎల్.లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, సత్తి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పించాలి

వజ్రకరూరు : వడదెబ్బపై వైద్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ సూచించారు. సోమవారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి లక్ష్యాల సాధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌సిహెచ్, హెచ్ఎంఐఎస్ వంటివి వందశాతం చేరుకోవాలని సూచించారు. టిబి, మలేరియా వ్యాధుల రికార్డులు చూసి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎండాకాలం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున వడదెబ్బపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సిఓ భగవాన్ దాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'సీమ'కు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

తాడిపత్రి : రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన రాయలసీమకు ఆయా ప్రభుత్వాలు వెంటనే ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించి అభివృద్ధి చేయాలని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ నాయకులు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తాడిపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ విభజన తర్వాత ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతం బాగుపడుతుందని ఆశపడిన ప్రజలకు టిడిపి ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ముఖ్యంగా శ్రీబాగ్ ఒప్పందాన్ని తుంగలో తొక్కి రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన రాజధానిని మధ్య కోస్తాలో ఏర్పాటు చేసిందన్నారు. రైల్వేజోన్‌ను గుంతకల్లులో ఏర్పాటు చేయాలని ఆర్‌విఎస్, రఫ్ మొదలగు రాయలసీమ ఉద్యమ సంఘాలు భారీ ఉద్యమాలు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అలాగే జిల్లాకు కేటాయించిన ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించామన్నారు. తిరుపతి క్యాన్సర్ ఆసుపత్రిని గుంటూరుకు తరలించారన్నారు. ఈ మోసాలను పసిగట్టిన సమయంలో రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర సాధన కోసం వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతపురం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేయనున్నట్లు తెలిపారు. తనను గెలిపిస్తే రాయలసీమ ప్రాంత సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానని అన్నారు.

కార్పొరేషన్‌లో కార్మికుల సంఖ్య పెంచాలి

బకాయి వేతనాలు చెల్లించాలి : సిఐటియు

మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు, నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచడంతోపాటు పెంచిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 రోజుల సమ్మెలో భాగంగా కార్మికులు పోరాడి సాధించుకున్న వేతనాలు ఇప్పటికీ చెల్లించకుండా కాలయాపన చేయడం బాధాకరమన్నారు. స్వయంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల జీవో అమలు చేయకుండా జాప్యం చేయడం మంచిది కాదన్నారు. సమ్మె సందర్భంగా అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ.21 వేలు, ఇంజనీరింగ్ సెక్షన్‌కు సంబంధించి స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాల అంశంపై 9 మంది ఐఎఎస్‌లతో కమిటీ వేసి వాళ్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. వీటితోపాటు రెగ్యులర్ కార్మికులకు బకాయి ఉన్న ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కోవిడ్, మలేరియా, గార్బేజ్ కార్మికులకు బకాయి జీతాలు ఇవ్వాలన్నారు. పెరిగిన నగరానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. అనంతరం అదనపు కమిషనర్ హరిబాబు, ఎంహెచ్ఓ ఇన్‌ఛార్జి శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.ముత్తురాజు, ఎం.నల్లప్ప, కోశాధికారి నారాయణస్వామి, ఇంజనీరింగ్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, రాయుడు, ఓబుళపతి, మురళి, పోతలయ్య, ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారి ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, ట్రెజరర్ లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యక్షులు శశీంద్రకుమార్, కమిటీ సభ్యులు శ్రీనివాసమూర్తి, రాఘవ, ఆది, ప్రభాకర్, భవానీ, అరుణమ్మ, సర్దానమ్మ, అక్కులప్ప, కృపమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చౌదరికి అభినందనలు తెలుపుతున్న దగ్గుపాటి

'చౌదరి'కి అభినందనల వెల్లువ

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జోన్ 5 ఎన్నికల సమన్వయకర్తగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన నివాసానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకుని భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కలిసి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డిష్.నాగరాజు, మారుతీకుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ నటేష్‌చౌదరి, నాయకులు బంగి నాగ, డాక్టర్ లక్ష్మీప్రసాద్, జేఎం బాషా, అజీజ్, నౌజియా అహ్మద్, తెలుగు మహిళలు స్వప్న పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న తోపుదుర్తి శైలజారెడ్డి

తోపుదుర్తి శైలజారెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతపురం

సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎంపీ అభ్యర్థిని బోయ శాంతమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తోపుదుర్తి కుటుంబ సభ్యురాలు తోపుదుర్తి శైలజారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాప్తాడు మండలం చిన్నయనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగుల భానుమతి, ఆర్టీసీ రీజినల్ ఛైర్‌పర్సన్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు కామ్రేడ్ రాజు

ప్రజాశక్తి-తాడిపత్రి

రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పంచాయతీ కార్మికునిగా, కార్మిక నాయకునిగా కామ్రేడ్ రాజు నడుచుకున్న తీరు ఆదర్శప్రాయమని సిపిఎం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ కొనియాడారు. గన్నేవారిపల్లి పంచాయతీలో పంచాయతీ కార్మికునిగా పని చేస్తున్న రాజు ఈనెల7న గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో సోమవారం సిఐటియు తాడిపత్రి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయం రాజు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఇందులో భాగంగా పంచాయతీ కార్మికులు సేకరించిన రూ.22వేలను అంగన్‌వాడీ వర్కర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ తాడిపత్రి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జ్యోతిలత ఆధ్వర్యంలో రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు క్రమశిక్షణ ఉన్న కార్మికుడు అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం లేకుండా సేవలు అందించారన్నారు. అంతేగాకుండా కార్మికుల సమస్య పరిష్కారానికి సిఐటియులో కొనసాగుతూ రాజీలేని పోరాటాలు చేశారన్నారు. దాదాపు 15ఏళ్లుగా పంచాయతీ పారిశుధ్య కార్మికునిగా సేవలందించినా ఆయన మరణానంతరం ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయ, సహకారాలు అందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రాజు కుటుంబానికి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న బండారు శ్రావణిశ్రీ

సమస్యల పరిష్కారానికి కృషి : బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

నియోజకవర్గంలో శ్మశాన వాటికలు, డ్రెయినేజీల ఏర్పాటు చేస్తానని తనవంతు కృషి చేస్తానని నియోజవర్గం టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు. సోమవారం యల్లనూరు మండలంలోని దంతలపల్లి, కల్లూరు, దుగ్గుపల్లి, ఎస్.కొత్తపల్లి, గడవారిపల్లి, లింగారెడ్డిపల్లి, మల్లగుండ్ల, సింగవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా దంతలపల్లి గ్రామంలో శ్మశాన వాటిక లేదని శ్రావణిశ్రీ దృష్టికి తీసుకురాగా తాను గెలిచిన వెంటనే శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబును సిఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులుచ కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం : వైవిఆర్

ప్రజాశక్తి-గుత్తి

గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేశామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కె.ఉబిచెర్ల, కరిడికొండ, జక్కలచెరువు, గాజులపల్లితోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను నిర్మించామన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. నవరత్న పథకాలతో అర్హులందరికీ లబ్ధి చేకూరిందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, సర్పంచి కె.రమేష్‌నాయుడు, కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షులు సిబి.మంజునాథరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, మండల, పట్టణ కన్వీనర్లు జి.గోవర్ధన్‌రెడ్డి, డి.హుస్సేన్‌పీరా, నాయకులు బి.రాజ్‌కుమార్‌రెడ్డి, వై.సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్, సి.మల్లయ్య యాదవ్, కె.కృష్ణమోహన్‌నాయుడు, ఎస్.రామయాదవ్, మహాలింగ, లక్ష్మీరెడ్డి, ఎం.శివ, ఖాశీం, లాలూనాయక్, కౌన్సిలర్లు వరద, నజీర్, అరవింద్, వాల్మీకి శివ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి

ఆర్థిక సాయం అందిస్తున్న వేమనారాయణ

ఆర్థిక సాయం అందజేత

తనకల్లు : మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిలో సోమవారం నాడు రజక సంఘం జిల్లా కార్యదర్శి మిరాశి వేమనారాయణ జన్మదినాన్ని సందర్భంగా రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మబ్బు అంజనమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో అంజనమ్మకు రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, జనసేన మండల కన్వీనర్ కెవి.రమణ, కోట్టి కుమార్, గంట శ్రీనివాసులు, వార్డు సభ్యులు తీరుపల్లి దాము, ప్రసాద్ రెడ్డి, రామాజులు రెడ్డి, వంశి పాల్గొన్నారు.

భారీ మోజార్టీతో గెలవబోతున్నాం..!

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ స్థానం నుంచి భారీ మెజార్టీతో గెలవబోతున్నామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. రుద్రంపేట పంచాయతీలో సోవారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ తమకు ఎక్కడికి వెళ్లినా విశేష జనస్పందన కనిపిస్తోందన్నారు. తమ విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. కాలనీలో రజకుల సమస్యలు ఎక్కువగా కనిపించాయని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక కొత్తగా దోబీఘాట్లు నిర్మిస్తామన్నారు. కాలనీల్లో డ్రెయినేజీలు, వీధి లైట్లు వేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వర్షాలకు సిమెంట్ రోడ్లు కొట్టుకుని పోయాయన్నారు. ఈ పంచాయతీ చూస్తే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాలన ఎంత అధ్వానంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, మాజీ మేయర్ స్వరూప, మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, క్లస్టర్ ఇన్‌ఛార్జి గోపాల్ గౌడ్, టిడిపి నగర అధ్యక్షుడు మారుతీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో దగ్గుపాటి ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న అభిమానులు

మంచిరోజులు వస్తున్నాయి పోస్టర్‌లు ఆవిష్కరణ

వచ్చే నుంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టబోయే ర్యాలీ, గడప గడపకు ప్రోగ్రాం కార్యక్రమం సంబంధించి మంచి రోజులు వస్తున్నాయి పోస్టర్‌లను అనంతపురం అర్బన్ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆవిష్కరించారు. బెంగళూరు టిడిపి ఫోరం, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నేతలతో కలిసి నియోజకవర్గం కార్యాలయంలో పోస్టర్‌లను ఆవిష్కరించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని మల్లమ్మకొట్టాలు గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు.. కదిరి మండలంలోని రాచువారిపల్లితండాకు చెందిన బుక్కే అశోక్‌నాయక్(28) స్వగ్రామం నుంచి స్కూటీపై ముదిగుబ్బకు బయల్దేరాడు. ఎం.కొట్టాల గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి 11:40 గంటల సమయంలో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అశోక్‌నాయక్ తలకు బలమైన గాయం కావడంతో ప్రమాద స్థలంలోనే మృతిచెందాడు. మృతుడి తండ్రి శంకర్‌నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్నం ఎస్ఐ నరసింహుడు తెలిపారు.

చెరువులో దుస్తులు ఉతికేందుకు వెళ్లి..

ప్రజాశక్తి-సోమందేపల్లి

నేతాజీనగర్‌కు చెందిన చాకలి రామలింగప్ప(55) సోమవారం ప్రమాదవశాత్తూ స్థానిక చెరువులో మునిగి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. రామలింగప్ప, అతని భార్య నరసమ్మ వృత్తిని నమ్ముకుని జీవనం సాగించేవారు. ఈక్రమంలో దుస్తులు ఉతకడానికి వెళ్లగా చెరువులోకి కొన్ని దుస్తులు జారిపోవడంతో వాటిని తీయడానికి వెళ్లిన రామలింగప్ప నీటిలో మునిగిపోయాడు. అతడిని రక్షించడానికి వెళ్లిన భార్య కూడా ప్రమాదంలో పడింది. ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు గమనించి ఆమెను రక్షించారు. చాలా దూరం కొట్టుకుపోయిన రామలింగప్పను కాపాడలేకపోయారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. ఇంటి పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అక్క మృతిపై ఫిర్యాదు

పుట్లూరు : మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలో లక్ష్మంపల్లి చంద్రకళ (33) మృతిపై సోదరుడు నాగేష్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. నెల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకుని బాగా ఉన్న తన అక్క ఉన్నట్టుండి ఆదివారం రాత్రి ఎలా చనిపోయిందని అనుమానం వ్యక్తం చేశారు. అక్క మృతికి ఆమె భర్త చిన్నాన్న, కుటుంబ సభ్యులే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

మొక్కజొన్న పంటకు నిప్పు

పెద్దపప్పూరు : మండలంలోని నామనంకపల్లి గ్రామానికి చెందిన రైతు రామేశ్వర్‌రెడ్డి మొక్కజొన్న కంకుల వామికి సోమవారం గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. దీంతో దాదాపు 200 క్వింటాళ్ల మొక్కజొన్నతోపాటు డిప్పుపైపులు కాలిపోయాయని బాధిత రైతు వాపోయాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి గ్రామానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. అనంతరం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా రైతు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శరత్‌చంద్ర ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మొదటి పేజి తరువాయి

కూటమి, వైసిపిలను ఓడిద్దాం

అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి కుటుంబానికి ఖాతాల్లో రూ.15 లక్షల జమ తదితర అనేక హామీలను నరేంద్ర మోడీ ఇచ్చారన్నారు. ఆయన ప్రధానిగా పదేళ్ల పాటు ఉన్నా ఏ ఒక్కరి ఖాతాలోనూ 15 పైసలుకూడా జమ కాలేదన్నారు. నిత్యావసర ధరలను పెంచి ప్రజలపై భారం మోపారన్నారు. పౌరసత్వం చట్టం పేరుతో ప్రజల మధ్య మతచిచ్చును రాజేస్తున్నారని విమర్శించారు. ఇక రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. బిజెపి పదేళ్ల పాటు దగా పాలన సాగించిందన్నారు. ఇలాంటి పార్టీతో రాష్ట్రంలో టిడిపి, జనసేన జట్టు కట్టి కూటమిగా ఏర్పడడం అత్యంత దుర్మార్గం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని ప్రశ్నించాల్సింది పోయి ఆ పార్టీతోనే ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడం ప్రజలకు ద్రోహం చేయడమే అన్నారు. ఇక ఐదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలోఉన్న వైసిపి బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలను ప్రశ్నించడంలో ఘోరంగా విఫలం అయ్యిందన్నారు. బిజెపి తీసుకొచ్చిన అనేక వివాదాస్పద బిల్లులకు వైసిపి పార్లమెంట్‌లో మద్దతు తెలిపిందన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు బిజెపికి దాసోహం అనేలా ఉన్నాయన్నారు. ఇలాంటి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రం, దేశాభివృద్ధి కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కష్ణమూర్తి, మండల కార్యదర్శి పుట్లూరు సూరి, బుక్కరాయసముద్రం కుళ్లాయప్ప, గార్లదిన్నె మల్లికార్జున, నార్పల ప్రభాకర్, సూరి, ఎర్రిస్వామి, ఆంజనేయులు, శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకుల రామ్‌చరణ్ యాదవ్ పాల్గొన్నారు.

గుంతకల్లు అభివృద్ధిని గాడిలో పెట్టేరా ?

మొదలుకుని అనేక ఉపాధి కల్పించేవి మూతపడ్డాయి.

నియోజకవర్గంలో అనేక సమస్యలు

ఈ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయి. ప్రధానంగా తాగు, సాగునీటి సమస్యలూ ఉన్నాయి. గుత్తి పట్టణంలో తాగునీటి సమస్య చాలాకాలంగా పరిష్కారం కాకుండా ఉంది. సాగునీటికి సంబంధించి హంద్రీనీవా నుంచి అన్ని చెరువులకు నీటిని అందించే కార్యక్రమం పూర్తవలేదు. గుంతకల్లు బ్రాంచ్ కెనాల్, గుత్తి బ్రాంచ్ కెనాల్ ఉన్నా పూర్తి స్థాయిలో నీటిని అందించలేని స్థితిలోనున్నాయి. వాటి ఆధునీకరణ పనులు ఎక్కడివక్కడే ఆగిపోయి ఉన్నాయి. దీంతో సాగునీటి కష్టాలు అదే స్థాయిలోనున్నాయి.

ఈ ఎన్నికల్లోనైనా చర్చకొచ్చేనా...

ఈ ఎన్నికల్లోనైనా ఈ సమస్యలను పరిస్కారం చూపిస్తామన్న హామీ ఏదైనా లబిస్తుందా అని నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు. వైసిపి తరుపున ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డియే బరిలో ఉన్నారు. టిడిపి తరుపున మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం బరిలోనున్నారు. రాజకీయాల్లో ఈ ఇద్దరు నేతలు ఉద్దండులే. ఇలాంటి నాయకులు ఈ నియోజకవర్గం అభివృద్ధిపై ఏ మేరకు దృష్టి సారిస్తారన్నది చూడాల్సి ఉంది.

పేదల నిరసనాగ్రహం

కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు ముట్టడించారు. ఇళ్ల నిర్మాణాలు తొలగించిన వారిపై కోర్టు ధిక్కరణ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశార. అధికారుల తీరును నిరసిస్తూ మహిళలు కార్యాలయం ముందు మట్టి చల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 668 ప్రభుత్వ స్థలంలో పేదలు పక్కా ఇళ్లు, పునాదులు నిర్మించుకున్నారన్నారు. ఉన్నపలంగా తహశీల్దార్ విజయరామరాజు, నగర కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, సిఐ యుగంధర్‌లు వారి సిబ్బంది వచ్చి ఇళ్ల నిర్మాణాలను కూల్చివేశారన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే దౌర్జన్యంగా కూల్చివేతలను అధికారులు దగ్గరుండి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. దాదాపు రూ.25 లక్షల వరకు పేదలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల నిర్మాణాలను ఎవరు కూల్చేయమన్నారన్న దానిపై ఇప్పటి వరకు అధికారులు స్పష్టత ఇవ్వలేదన్నారు. పేదలకు న్యాయం చేయాలని హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు వాటిని పట్టించుకోకుండా అక్రమంగా కూల్చివేతలు కొనసాగించారన్నారు. ఇది హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించడమే అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ ఇళ్ల కూల్చివేతపై వారం రోజుల్లో రాత పూర్వకంగా వివరాలు అందిస్తామన్నారు. నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పేదలు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఇళ్ల తొలగింపులకు పాల్పడిన అధికారులపై కోర్టు ఉత్తర్వుల ధిక్కరణ నిబంధనలు మేరకు చర్యలు తీసుకోవాలని కార్యాలయం ఏవో కాటంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఏవో ఫోన్ ద్వారా సబ్ కలెక్టర్‌కి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సబ్ కలెక్టర్ మంగళవారం ఉదయం 10 గంటలకు పేదలు, నాయకత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ సిపిఎం నాయకులు తిప్పన్న, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు వర్షిని, షబానా, నాగమణి, మంజుల, నరసమ్మ, సౌమ్య పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత

వ్యవసాయ గోడౌన్‌లో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత అత్యంత పటిష్టంగా పగడ్బందీగా ఉండాలన్నారు. ఎటువంటి లోపాలు ఉండకూడదన్నారు. స్ట్రాంగ్ రూములకు ఎక్కువ ద్వారాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో 1571 పోలింగ్ కేంద్రాలు, 1909 బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ 1909, వివి ప్యాట్‌లు ఆయా నియోజకవర్గాలకు పంపించామని తెలిపారు. 156–ఎస్సీ మడకశిర నియోజకవర్గానికి 241 పోలింగ్ కేంద్రాలకు 291 బ్యాలెట్ యూనిట్లు, 291 కంట్రోల్ యూనిట్ లు, 348 వివి ప్యాట్లు, 157 – హిందూపురం నియోజకవర్గానికి 253 పోలింగ్ కేంద్రాలుగాను 308 బ్యాలెట్ యూనిట్లు, 308 కంట్రోల్ యూనిట్లు, 361 వివి ప్యాట్ లు, 158 – పెనుగొండ నియోజకవర్గానికి 265 పోలింగ్ కేంద్రాలకు గాను 323 బ్యాలెట్ యూనిట్లు, 323 కంట్రోల్ యూనిట్లు, 376 వివి పాట్లు. 159– పుట్టపర్తి నియోజకవర్గంలోని 241 పోలింగ్ కేంద్రాల్లో 292 బ్యాలెట్ యూనిట్లు, 292 కంట్రోల్ యూనిట్లు, 342 వివి పాట్లు, 160– ధర్మవరం నియోజకవర్గానికి 290 పోలింగ్ కేంద్రాల్లో 353 బ్యాలెట్ యూనిట్లు, 353 కంట్రోల్ యూనిట్లు, 407 వివి ప్యాట్‌లు, 161– కదిరి నియోజకవర్గానికి 281 పోలింగ్ కేంద్రాల్లో 342 బ్యాలెట్ యూనిట్లు, 342 కంట్రోల్ యూనిట్లు, 39 వివి ప్యాట్లను పంపామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్య రేఖ, డీఎస్పీ వాసుదేవన్, తహశీల్దార్ వేణుగోపాల్, వెంకటస్వామి, డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, ఎం.శేఖర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు

18 నుంచి నామినేషన్ల స్వీకరణ

కమిషన్ సూచనల మేరకు నామినేషన్లు తీసుకోవడానికి అవకాశం లేదన్నారు. ఎవరి నామినేషన్లను తిరస్కరించడం తమ ఉద్దేశం కాదన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం–2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం–2బి సమర్పించాలన్నారు. సెలవు దినాల్లో సైతం నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. 2 కంటే ఎక్కువ నియోజక వర్గాల నుంచి అభ్యర్థులు నామినేషన్లను ఫైల్ చేయలేరన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో గరిష్టంగా 3 వాహనాలకు అనుమతిస్తామన్నారు. 5 మంది వ్యక్తులు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్‌లోకి రావొచ్చన్నారు. అభ్యర్థి సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించవచ్చన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల మధ్య అభ్యర్థి లేదా అతని ప్రపోజర్ లేదా అతని ఏజెంట్ ద్వారా నామినేషన్లను పంపవచ్చన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఒక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు సంబంధించి నోడల్ అధికారులను నియమించామన్నారు. నియోజకవర్గాలోని అన్ని బందాలు, నోడల్ అధికారులు, ఎన్నికల పరిశీలకులతో వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు, వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన తేదీ నుంచి పోల్ తేదీ వరకు పని చేస్తుందన్నారు. అధికారుల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యమన్నారు. సీ–విజిల్ యాప్ ఫిర్యాదులను సరాసరి 26 నిమిషాల్లోనే పరిష్కరిస్తున్నామన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండల కేంద్రంలో సోమవారం ఉదయం వడ్డెర్ల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి శాసనసభ్యులు, వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో టిడిపికి చెందిన 650 కుటుంబాలు వైసిపిలోకి చేరాయి. దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. వైసిపి అధికారంలోకి అందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలోకి చేరిన వారిలో వీరప్పగారిపల్లి, సున్నంపల్లి, కుసుమ వారి పల్లి గ్రామాలకు చెందిన వారు ఉన్నారు.

వైసిపిలోకి చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

రాజీనామాలను ఎంపిడిఒ మహబూబ్‌ఖాన్‌కి అందజేస్తున్న వాలంటీర్లు

వాలంటీర్ల రాజీనామా

తలుపుల : తలుపులలో సోమవారం పలువురు వాలంటీర్లు రాజీనామా లేఖలను ఎంపిడిఒ మహబూబ్‌ఖాన్‌కి అందజేశారు. వాలంటీర్లు మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించాలన్న సదుద్దేశంతో సిఎం జగన్ వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టగా ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని, దీంతో మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తాము ప్రజలకు సేవ చేయాలని వచ్చాం తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని స్పష్టం చేశారు. తమను సేవకులుగానే గుర్తించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

యోగివేమన ఆలయానికి భక్తుల తాకిడి

గాండ్లపెంట : మండలంలోని కటారుపల్లిలో సోమవారం నిర్వహించిన శ్రీయోగివేమన బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి కర్నూలు, కర్నాటక, తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చాందిని బండ్లను ఊరేగించారు. భక్తుల కోసం ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కృష్ణవేణి బందోబస్తు నిర్వహించారు.

డయాలసిస్ కేంద్రంలో వసతులు కల్పించాలి

కదిరి టౌన్ : కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో కిడ్నీ రోగులకు డయాలసిస్ గదులను , పరికరాలను పెంచాలని అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల డిమాండ్ చేశారు. ఈ మేరకు హాస్పిటల్ సూపరిండెంటెండ్ డాక్టర్ హుస్సేన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, చంద్ర శేఖర్, సోము శేఖర్, కృష్ణకాంత్, చక్రి, మధు, అరవింద్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఒలతో సమావేశం

కొత్తచెరువు రూరల్ : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కళావతి ఆధ్వర్యంలో బిఎల్ఒలతో సమావేశాన్నిసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బిఎల్ఒలు అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, ఆర్ఐ దుర్గేష్, వీఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

సమాజ సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా విశ్వరూప్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమాజ సేవా సమితి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా తురిమెళ్ల విశ్వరూప్ ఆచారి నియమితులైనట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వాండ్రాసి పెంచలయ్య తెలిపారు. సోమవారం అనంతపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

చేపల గుత్తేదారుల హక్కును రద్దు చేయండి

సోమందేపల్లి : చేపల చెరువుపై గుత్తేదారుల హక్కులను రద్దు చేయాలని సిపిఐ మండల డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. బాలస్వామి మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలోని పెద్దచెరువులో చేపల వేలం సమయం నెల రోజుల క్రితమే ముగిసిందని, అయినా గుత్తేదా రులు నిబంధనలకు విరుద్ధంగా చేపలు పడుతూ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయినగర్ చాంద్‌బాషా, ఆంజనేయులు, బాబయ్య, గంగయ్య, శివానంద, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులుకు వినతి పత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

ఓటుతో ఉజ్వల భవిష్యత్తు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

ఉజ్వల భవిష్యత్తు కోసం ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సూచించారు. రాయదుర్గం పర్యటనలో భాగంగా కలెక్టర్ సోమవారం స్థానిక వినాయక సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిం చారు. రాయదుర్గం కర్నాటక సరిహద్దులో ఉండడంతో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం రాయదుర్గం నుంచి కర్నాటక, కర్ణాటక నుండి రాయదుర్గం వచ్చిన వారు కూడా ఉంటారన్నారు. స్వేచ్ఛా వాతావరణంలో ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసిందన్నారు. అనంతరం బాలగంగాధర్ తిలక్ పాఠశాలను సందర్శించారు. అంతకుముందు పట్టణ శివారులోని గాలి మారెమ్మ గుడి వద్ద చెక్ పోస్ట్‌కు వెళ్లి వాహనాల రాకపోకల సమాచారం, వివరాలు నమోదు చేస్తున్న రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కలెక్టర్ వెంట జడ్పీ సిఇఒ నిదియాదేవి, ఆర్‌ఒ కరుణకుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహశీల్దార్ చిట్టిబాబు, కిషోర్, సిఐ శ్రీనివాసులు, అంగన్వాడీ, మెప్మా సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు ఓటుపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్, అధికారులు

రాష్ట్రాభివృద్ధి, విభజన హామీలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్ర అభివృద్ధి, విభజన హామీలు కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల గ్రామంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విభజన హామీలను సాధించడంలో గత పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు కాలయాపన చేశామన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, పోలవరం, రైల్వే జోన్, తదితర హామీలను సాధించడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం చెందాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా, విభజన హామీలు అమలు కావాలన్నా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కావున హస్తం ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, సిపిఎం నాయకులు రవికుమార్, వీరాంజనేయులు, మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిఖిల్‌నాథ్‌రెడ్డి, పురుషోత్తం, ఓబులేసు, సుధాకర్, శీన, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న మధుసూదన్‌రెడ్డి

ప్రచారంలో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్

గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తా

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్

ప్రజాశక్తి-మడకశిర

ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ హామీ ఇచ్చారు. ఆయన సోమవారం అమరాపురం మండలంలోని గౌడనకుంట, దేవగానిపల్లి, నాగవనపల్లి, తమ్ముడేపల్లి, వి.అగ్రహారం, వలస, విరుపాసముద్రం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఆయనకు ప్రతి గ్రామంలో మహిళలు హారతులు పట్టగా టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలు, అవినీతి, కబ్జాలు, దౌర్జన్యాలను గుర్తుచేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సైకిల్ గర్తుకు ఓటు వేసి ఎంపిగా పార్థసారధిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉగ్రనరసింహ, నరసింహమూర్తి, కృష్ణమూర్తి, హనుమంతరాయప్ప, బిఎల్ఆర్.వీరకేతరాయ, జయరామప్ప, దాదు, శివరుద్రప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎసి గోడౌన్లు ఏర్పాటు చేయాలి

రాయదుర్గం రూరల్ : రాయదుర్గం, కనేకల్ మార్కెట్ యార్డ్‌లో మిర్చి స్టోరేజ్ చేసేందుకు ఏసీ గోడౌన్ ఏర్పాటు చేయాలని రైతు వేదిక నాయకులు ప్రతాప్ తెలిపారు.

ఆదరిస్తే మడకశిరను అభివృద్ధి చేస్తా : ఈరలక్కప్ప

రొళ్ల : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపిస్తే మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని వైసిపి అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని రత్నగిరి, గొల్లహట్టి గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథాకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. టిడిపి అధినేత చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మవద్దని సూచించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బోయ శాంతమ్మను గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజలకు కరపత్రాలు ఇస్తున్న వైసిపి అభ్యర్థి ఈరలక్కప్ప

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : రఘువీరా

మడకశిర : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తానని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారం భాగంగా సోమవారం ఆయన మండలంలోని ఆమిదాల గొంది, గౌడనహళ్లి, ఆర్.అనంతపురం, తదితర పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్‌తో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన హంద్రీనీవా కాలువ పనులను పూర్తి చేస్తామని, ప్రతి గ్రామానికి శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా నీరందిస్తామని, రైల్వే పనులను వెంటనే పూర్తి చేస్తామని, నిరుద్యోగులు వలస పోకుండా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. వారికి ప్రతి గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మంజునాథ్, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

తెలుగుతమ్ముళ్ల విస్తృత ప్రచారం

రొద్దం : మండలంలోని చోలేమర్రి పంచాయతీలోని పాతగొబ్బరంపల్లి, కొత్త గొబ్బరం పల్లి, బొమ్మిరెడ్డిపల్లి, చొలేమర్రి గ్రామాల్లో సోమవారం టిడిపి మండల కన్వీనర్ నరహరి ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, సిఎం జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలను ఓటర్లకు తెలిపారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం వచ్చే ఎన్ని కల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మని, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రచారంలో జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, చంద్రమౌళి, చిన్నప్పయ్య, మాధవనాయుడు, వెంకట్రామిరెడ్డి, జివిపి నాయుడు, మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, రాము, షణ్ముఖ, రామకృష్ణ, కేశప్ప, మనోహర్, చౌడప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

వైసిపి నాయకుల ఇంటింటి ప్రచారం

సోమందేపల్లి : వైసిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు సోమవారం స్థానిక పాతూరు, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ప్రతి ఇంటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తు చేశారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందాలంటే మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్, ఎంపిగా బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకట నారాయణరెడ్డి, సజ్జరెడ్డి, కంబాలప్ప, గుడిపల్లి కళ్యాణ్, ఈశ్వర్‌రెడ్డి, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, చాలకూరు జగదీష్, లాలేపల్లి రవీంద్రారెడ్డి, బలిజ ఆదిమూర్తి, ఈడిగ నాగేష్, పుల్లారెడ్డి, కొత్తపల్లి కుమార్, ఎస్సీ నాగరాజు, ఇమామ్‌వలి, రంగేపల్లి నరసింహ మూర్తి, రంగేపల్లి నాగరాజు, వడ్డే మారుతి, బాబావలి, ఎస్.ఆదినారాయణ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు

ఎన్నికల ప్రక్రియలో ఫిర్యాదులు వస్తే చర్యలు

అధికారులు పూర్తి స్పష్టతతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, పక్కన జెసి, జడ్పీ సిఇఒ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ హెచ్చరించారు. ఎన్నికల్లో అధికారులు పూర్తి స్పష్టతతో పని చేయాలని ఆదేశించారు. ఓటింగ్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో స్వీప్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో ఉన్న రెవెన్యూ భవనంలో సోమవారం ఆయన ఎన్నికల సన్నద్ధతపై నోడల్, రిటర్నింగ్, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో జెసి కేతన్‌గార్గ్, జడ్పీ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉల్లంఘనలు జరిగితే ఆర్ఒలు కేసులు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఫిర్యాదులన్నీ పరిష్కారం అవుతున్నా యనే నమ్మకం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా ఒక టీంగా పనిచేయాలని, కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. హోం ఓటింగ్‌లో పలానా వ్యక్తికి ఓటు వేయాలని ఎవరూ చెప్పరాదన్నారు. వడదెబ్బపై సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలన్నారు. క్లయిమ్స్ పరిష్కారంలో ఆలస్యం ఉండరాదన్నారు. జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, రాంభూపాల్‌రెడ్డి, వెన్నెల శ్రీను, నోడల్ అధికారులు ప్రభాకర్‌రావు, సురేంద్ర, ఓబుల్‌రెడ్డి, వీర్రాజు, చౌదరి, మధుసూదన్, అప్పాజీ, రఘునాథరెడ్డి, ఉమామహేశ్వరమ్మ, నాగరాజారావు, భాస్కర్, పి.గురుస్వామిశెట్టి, డా. ఈబి.దేవి, వేణుగోపాల్‌రెడ్డి, ఎన్ఐసి డిఐఒ రవిశంకర్, కలెక్టరేట్ ఎఒ అంజన్‌బాబు, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం రమేష్‌రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఎస్ఒ శోభారాణి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిటిడబ్ల్యూఒ రామాంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయాలి : కలెక్టర్

జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సోషల్ మీడియా సెల్, కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించా రు. సమీక్షలో జెసి కేతన్ గార్గ్, జడ్పీ సిఒ వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కేటాయించిన విధులను అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహనతో జాగ్రత్తగా నిర్వర్తించాలన్నారు. కంట్రోల్ రూమ్‌లో అవసరమైన సిబ్బందిని నియమించి, అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నిత్యం మానిటర్ చేయాలని, రిపోర్టులను సకాలంలో అందించాలన్నారు. సమావేశంలో నోడల్ అధికా రులు ఉమామహేశ్వరమ్మ, శ్రీనివాస నాయక్, అరుణకుమారి, అప్పాజీ, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, సోషల్ మీడియా సెల్, కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఆర్ఒ రాణి సుస్మిత

పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి : ఆర్ఒ

కళ్యాణదుర్గం : ఎన్నికల నిర్వహణలో ఉన్న అధికారులు పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా పరిశీలించాలని ఆర్ఒ రాణి సుస్మిత ఆదేశించారు. ఆమె సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇదివరకే ఎన్నికల విధులకు కేటాయించిన అధికారులు నియమ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు.

వడ్డెర్ల మధ్య చిచ్చుపెట్టేందుకే టిడిపి జిల్లా అధ్యక్షుడి మార్పు

పుట్టపర్తి రూరల్ : జిల్లాలో వడ్డెర సామాజిక వర్గం ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకే తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడి పదవి నుంచి బివి వెంకటరాముడును తప్పించారని సామాజిక ఉద్యమనేత, న్యాయవాది ఎస్ఆర్.ఆంజనేయులు ధ్వజమెత్తారు. పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల రోజుల క్రితం టిడిపి జిల్లా నూతన అధ్యక్షుడిగా బివి వెంకటరాముడును నియమించి అంతలోనే అతడిని తొలగించారని మండిపడ్డారు. మరోపక్క ఇదే వడ్డెర సామాజిక వర్గానికి చెందిన కొల్లకొంట వడ్డే అంజనప్పను టిడిపి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బివి.వెంకటరాముడు టిడిపికి చేసిన ద్రోహం ఏంటో, ఉన్నఫళంగా జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించడానికి కారణాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే అభిమానుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని 11 గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని టిఎన్.పాళ్యం, వెంగన్నగారిపల్లి, బసిరెడ్డిపల్లి, ఆకుతోటపల్లి, గుట్టకిందపల్లి, మల్లేపల్లి, పాయగట్టుపల్లి, ఇరికిరెడ్డిపల్లి , రామిరెడ్డిపల్లి, తప్పెటవారిపల్లి, సిరగారిపల్లిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి చేయగలిగే నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ మాత్రమే అని ఆయనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, దేవేంద్ర నాథ్ రెడ్డి, రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, జయకృష్ణ, వేలూరి చంద్ర, లోకేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వి.శ్రీనివాస్‌రెడ్డి ఆదే శాల మేరకు జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి కెపి.లింగమయ్య ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని టవర్‌క్లాక్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, కోర్టు రోడ్డు, తదితర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. అనంతరం ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఫైర్ సిబ్బంది నగరంలోని పలు కూడళ్లలో నీటితో విన్యాసాలు చేసి చూపించారు. కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది వెంకటరామయ్య, వెంకటేశులు, రవికుమార్ నాయక్, వీరేష్‌గౌడ్, శ్రావణ్‌కుమార్, పి.శ్రీనివాస్‌నాయుడు, అంకిరెడ్డి, తిరుపాల్, నరేష్, శివతేజ, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ వద్ద అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

ఎంఇఒకి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

మడకశిర : ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ ఆధ్వర్యంలో ఎంఇఒకి వినతిపత్రం అందజేశారు. ఈరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అడ్మిషన్ షెడ్యుల్ రాకముందే పట్టణంలోని వెంకటేశ్వర విద్యాసంస్థ నిబంధనలను అతిక్రమించి నియోజకవర్గ వ్యాప్తంగా పోస్టర్లు అతికించారని, అందులో ఏప్రిల్ 1వ తేదీ నుంచే అడ్మిషన్లు ప్రారంభం అని పేర్కొన్నారన్నారు. ఈ విషయం తెలిసినా విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రభుత్వ అడ్మిషన్ షెడ్యూల్ వచ్చే వరకూ ఎవరు ప్రచారం, అడ్మిషన్లు చేయకుండా ఆపాలని, నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. లేనిచో అలాంటి విద్యా వ్యాపార సంస్థల ఎదుట, సంబంధిత కార్యాలయం ఎదుట ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ధర్మవరం టౌన్ : వెనుకబడిన వర్గానికి చెందిన తనకు ఒక్కఅవకాశం ఇస్తే ధర్మవరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ధర్మవరం కూటమి అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 1,2,3,4,5 వార్డులతో పాటు కొత్తపేట రైల్వేస్టేషన్ సర్కిల్, కాలేజ్ సర్కిల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరంలో 50ఏళ్ల తరువాత బీసీ వర్గానికి చెందిన తనకు పోటీ చేసే అవకాశం దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ కల్చరల్‌అసోషియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎల్ నరేంద్రచౌదరి, కూటమి నాయకులు కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్‌కుమార్, పణికుమార్, పరిశేసుధాకర్, శీలామూర్తి, పురుషోత్తంగౌడ్, చింతపులుసు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

‘దుర్గం’లో మండల పరిషత్ గదులు సీజ్

ఒక గదికి మినహాయింపుపై విమర్శలు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు జిల్లా పరిషత్ అధికారులు మేల్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్మించిన 8 గదుల వాణిజ్య భవనాలను 56 నెలల కాలం తర్వాత స్వాధీనం చేసుకునేందుకు సమాయత్తమయ్యారు. వేలం పాట నిర్వహించకుండా అధికార పార్టీ నాయకుల ఆధీనంలో ఉన్న 8 గదులకు గానూ 7 గదులను సోమవారం జడ్పీ డిప్యూటీ సిఇఒ రమణా రెడ్డి సీజ్ చేశారు. 1వ రూమ్ నెంబర్‌ని మాత్రం సీజ్ చేయకుండా వదిలేయడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. నిబంధన మేరకు వేలం పాట నిర్వహించి గదులను అద్దెకు ఇవ్వాల్సి ఉంది. పంచాయతీరాజ్ శాఖ అధికారులు కంప్లీషన్(అప్పగింత ధ్రువపత్రం) ఇవ్వకపోవడం కారణంగా చూపి గదులను మండల పరిషత్ అధికారులు స్వాధీనం చేసుకోలేదు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు జిల్లా పరిషత్, మండల పరిషత్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. తాజాగా కొందరు ఈ విషయాన్ని జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, దిన పత్రికల్లో వార్తలు రావడంతో అధికారులు స్పందించారు. ఈ విషయంపై సమగ్ర వివరాలతో ప్రజాశక్తిలో కథనాలు వెలువడ్డాయి. 2019 జులై 2వ తేదీన గదులను ప్రారంభించినప్పటికీ అనధికారికంగా అధికార పార్టీ నాయకులు గదులను అద్దెకిచ్చి జేబులు నింపుకున్నారు.

7 గదులను సీజ్ చేయడంతో మూసి వేయగా రూమ్ నెంబర్ 1ని సీజ్ చేయకపోవడంతో తెరిచిన ఉంచిన

అనధికారికంగా 1వ నెంబర్ గదిలో ఉన్నవారు చేసిన అభ్యర్థన మేరకు సీజ్ చేయకుండా వదిలేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 7 గదులను సీజ్ చేసిన అధికారులు ఆ ఒక్క గదికి మినహాయింపు ఇవ్వడం చర్చకు దారి తీసింది. అధికారికంగా వేలం పాట వేయకుండా, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఆదాయాన్ని గండి కొడుతున్నప్పటికీ అధికారులు వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంలో మర్మం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జడ్పీ డిప్యూటీ సిఇఒ రమణారెడ్డిని వివరణ కోరేందుకు ప్రజాశక్తి ప్రయత్నించగా సమావేశంలో ఉన్నానని తెలిపారు.

తాగునీటి సమస్యపై దృష్టి పెట్టాలి : ఎంపిపి

ప్రజాశక్తి-తలుపుల

అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిపి రఫీనాయక్ కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఎంపిపి రఫీనాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు హాజర య్యారు. అధికారులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ తాగునీటి సమస్య నెలకొన్నా పరిష్కరిస్తామన్నారు. మండల వ్యాప్తంగా చేతి పంపులు, తాగునీటి బోర్లు మరమ్మతులకు గురై ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరించి తాగునీరు సరఫరా చేసేలా చూస్తామన్నారు. వేసవి దృష్ట్యా ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటూ ఆదా చేయాలని సూచించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ఎంపిపి మాట్లా డుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా, అందరికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రఫీనాయక్

విలేకరులతో మాట్లాడుతున్న శైలజానాథ్

18న షర్మిల పర్యటన

విజయవంతం చేయాలి : శైలజానాథ్

శింగనమల : నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో ఈనెల 18న పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటించనున్నట్లు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఉమ్మడి అభ్యర్థి సాకే శైలజానాథ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఎజెండా లేకుండా ఎన్నికలకు వెళ్తున్నాయన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా వంటి వాటివి సకాలంలో అందించి ఆదుకున్నామన్నారు. ఆ యా పథకాలు తిరిగి సక్రమంగా కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సి ఉందన్నారు. కాగా 18న సాయంత్రం నార్పలలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో షర్మిల పాల్గొననున్నట్లు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఒబిసి ఛైర్మన్ జె.రామ్‌చరణ్ యాదవ్, సూరినాయుడు, ఆదినారాయణ, మురళీ, రాముడు, వెంకట్‌రాముడు, కొండా పకీరప్ప పాల్గొన్నారు.

పకడ్బందీగా వాహనాల తనిఖీ

బెలుగుప్ప : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని బెలుగుప్ప-కళ్యాణదుర్గం రామసాగరం క్రాస్ చెక్‌పోస్టు వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ఎంపిడిఒ సుబ్బరాజు, డిప్యూటీ తహశీల్దార్ హుస్సేన్‌పీరా ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేయడంతోపాటు మూవెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల వేళ కర్ణాటక నుంచి మద్యం డబ్బు, ఎన్నికల తాయిలాలు అక్రమంగా ప్రవేశకుండా గట్టి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి మాధవరెడ్డి, మహబూబ్‌అలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిఆర్‌టి షాపింగ్ మాల్ ప్రారంభం

అనంతపురం : నగరంలోని రాజు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జిఆర్‌టి జ్యువెల్లరీ షోరూమ్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పద్మనాభన్, గ్రూప్ హెడ్ బాలసుబ్రమణ్యన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నెలపాటు బంగారు, వెండి ఆభరణాలు, డైమండ్స్‌పై ప్రత్యేక ఆఫర్లు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లావాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం ఇన్‌ఛార్జి రామకృష్ణ, నాగిరెడ్డి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రారంభానికి విచ్చేసిన జిఆర్‌టి అధినేతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హోటల్స్, రెస్టారెంట్ అసోసియేషన్ నాయకులు

శ్రీరామిరెడ్డి కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

డిఆర్‌ఒ రామకృష్ణారెడ్డికి సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శ్రీరామరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో డిఆర్‌ఓ రామకృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డి రాయదుర్గం, కళ్యాణదుర్గం కార్మికులకు చెల్లించాల్సిన వేతనంలో రూ.2వేలు కోత విధించాడని తెలిపారు. నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ఫేస్ -4 రాయదుర్గం, కళ్యాణ్ దుర్గం కార్మికులు సుమారు 15 సంవత్సరాలుగా 600 గ్రామాలకు, 280 మంది కార్మికులు నిరంతరం ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నారని తెలిపారు. కార్మికులకు 2022 సంవత్సరం నుంచి కాంట్రాక్టర్ శివారెడ్డి రూ.16,500 వేతనం, రూ.1500 పిఎఫ్‌తో కలిపి మొత్తం రూ.18 వేలు కార్మికులకు చెల్లించేవారని తెలిపారు. ఇప్పుడు రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రస్తుత కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డి కార్మికులకు కేవలం రూ.14,250 వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్ పిఎఫ్ కూడా కట్టడం లేదన్నారు. వేతనం కూడా ఈనెల 12న కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో తక్కువ వేతనం కార్మికులకు చెల్లించారని తెలిపారు. అందులో కొంతమంది ప్రస్తుతం పని చేస్తున్న 20 మంది కార్మికులకు జీతాలు వేయలేదన్నారు. వేతనాలలో వ్యత్యాసం 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులకు రూ. 8 వేలు, రూ.14 వేలు మాత్రమే చెల్లించారని తెలిపారు. ఈ కాంట్రాక్టర్ పెట్టుకున్న సుమారు 30 మంది తన మనుషులకు రెండు నెలల అనుభవం లేదన్నారు. అయినా వారికి రూ.16 వేలతో వేతనం చెల్లించారని తెలిపారు. 15 సంవత్సరాల నుంచి ఈ పథకంలో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్ పూర్తిగా ఎగ్గొట్టాలని చూస్తున్నారని తెలిపారు. బోగస్ కార్మికులు కూడా 30 మంది పైగా కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై అదనంగా వేతనాలు దొబ్బేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డికి ఎలాంటి అనుభవం లేదన్నారు. పైపులైను లీకేజీ వస్తే లీకేజీని పూర్తి చేసేందుకు 5 నుంచి 6 రోజులు సమయం పడుతుందని, ఈ కాంట్రాక్టర్ వద్ద లీకేజీకి సంబంధించిన పరికరాలు, సరైన మెటీరియల్ లేవన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న కాంట్రాక్టర్ శివశంకర్ రెడ్డి పై తగు చర్యలు తీసుకుని కార్మికులకు రావాల్సిన రూ.16,500తోపాటు పిఎఫ్ కార్మికుని వాటా రూ.1500, కాంట్రాక్టర్ వాటా రూ.1500లు మొత్తం రూ. 3 వేలు పీఎఫ్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఎర్రిస్వామి, రాము, హొన్నూరు స్వామి, నాయకులు నరేష్, అశోక్, రమేష్, ప్రకాష్, చిత్తప్ప, రాందాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

వైసిపి హయాంలోనే 'అనంత' అభివృద్ధి

అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాతే అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని 3వ డివిజన్‌లో 'ఇంటింటికీ వైసీపీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులోఉ భాగంగా4 ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అయితే మొన్న అనంతపురానికి వచ్చిన సినీనటుడు బాలకృష్ణ అభివృద్ధి పనుల విషయంలో అర్థపర్థం లేని మాటలు మాట్లాడటం బాధాకరమన్నారు. అనంతలో అభివృద్ధి లేదని చెప్పడం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఇదే అనంతపురంలోనే బ్రిడ్జి, నాలుగు లైన్ల రోడ్డు ఆయనకు కనిపించలేదా.. అని ప్రశ్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవ, కేంద్రం సహకారానికి తోడు తాను ఎంపీగా పని చేసిన సమయంలో ఉన్న పరిచయాలతో పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. రికార్డు స్థాయిలో 18 నెలల్లోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించామని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును బాలకృష్ణ చదివారని విమర్శించారు. సినిమాల్లో లాగే రాజకీయాల్లోనూ బాలకృష్ణ నటిస్తున్నారన్నారు. హిందూపురంలో తండ్రి ఎన్టీఆర్ చరిష్మా, సినీ గ్లామర్ వల్లే ఆయన గెలుస్తున్నాడు తప్ప.. అక్కడి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అనంతపురంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రజలు తమపై విశ్వాసం ఉంచారని, వారి ఆశీస్సులతో మరోసారి గతం కంటే అధిక మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, నాయకులు రాగే పరుశురాం, చింతా సోమశేఖరరెడ్డి, రమేష్‌గౌడ్, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, వెన్నం శివారెడ్డి, శ్రీదేవి, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ ఓబిరెడ్డి జిల్లా కార్యదర్శి గోపాల్‌మోహన్, యువజన విభాగం నగర అధ్యక్షుడు వాసగిరి నాగ్, స్థానిక కార్పొరేటర్ అంకే కుమారమ్మ, కార్పొరేటర్లు బండి నాగమణి, ఎం దేవి, హసీనా బేగం, లావణ్య, లీలావతి, రాజేశ్వరి, అబుసులేహా, లాలూ, బాలాంజినేయులు, సంపంగి రామాంజనేయులు, నరసింహులు, కమల్‌భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైసీపీ నేతలు కృష్ణమూర్తి, సురేష్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా, పయ్యావుల

ప్రజాశక్తి-వజ్రకరూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేద్దామని టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉరవకొండ మండల పరిధిలోని కౌకుంట్లలో టిడిపి, జనసేన, బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన చేసిన వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజారాంజక పాలన అందించే బిజెపి, టిడిపి, జనసేన కూటమి స్థాపించుకుందామన్నారు. రానున్న 25 రోజుల్లో కూటమి కార్యకర్తలందరూ గెలుపు కోసం శక్తివంచన లేకుండా సమన్వయం పని చేద్దామన్నారు. 'బూత్ గెలవడం ద్వారా దేశాన్ని గెలవండి' అని నినాదంతో మిత్రపక్షమైన బిజెపి రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభించి నేడు దేశాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి బూత్ లెవెల్‌లో మెజార్టీ తీసుకొచ్చేలా పని చేయాలని సూచించారు. 30ఏళ్లుగా గెలుపునకు సహకరిస్తున్న ప్రజలకు రుణపడి ఉంటారన్నారు. 1994లో అటు రాష్ట్రంలో ఇటు ఉరవకొండలో ఒకే పార్టీ అధికారంలో ఉన్నవిధంగా 2024లో కూడా అధికారంలోకి వచ్చేలా పని చేద్దామన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పయ్యావు కేశవ్

రెండు గోడల మధ్య ఇరుక్కున్న బాలిక

గోడల సందులో ఇరుక్కుపోయిన బాలిక

తాడిపత్రి రూరల్ : ఆడుకుంటున్న ఓ బాలిక ప్రమాదవశాత్తు రెండు గోడల సందులో ఇరుక్కుపోయిన ఘటన మండల పరిధిలోని అవుల తిప్పాయిపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆవుల తిప్పాయిపల్లికి చెందిన గంగరాజు కూతురు అవంతిక గ్రామంలో 2వ తరగతి చదువుతోంది. ఒంటిపూట బడి కావడంతో బాలిక తోటి పిల్లలతో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు రెండు గోడల మధ్య ఇరుక్కుపోయింది. గమనించిన తోటి పిల్లలు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా వారు రూరల్ పోలీసులకు విషయాన్ని తెలియజేశారు. రూరల్ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సహాయంతో గోడకు రంధ్రాలు చేసి ఇరుక్కున్న అవంతికను బయటికి తీశారు. దీంతో బాలిక తల్లిదండ్రులు రూరల్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు స్థానిక త్రీటౌన్ సి.ఐ ధరణీకిశోర్ సోమవారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్టేషన్‌పరిధిలోని రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిపించి ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని సూచించారు. ప్రశాంతంగా జీవించాలని, పాత పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాయుధ బలగాల కవాతు

ఉరవకొండ : గుంతకల్లు డీఎస్పీ జి.శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విడపనకల్ మండలంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. మండల పరిధిలోని హంచనహాళ్, గడేకల్లు, జనార్ధనపల్లి, పి.కొట్టాలపల్లి గ్రామాల్లో కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సి.ఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు ఖాజాహుస్సేన్, నరేష్, హుస్సేన్‌బాషా, గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ, ఉరవకొండ సర్కిల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : పెద్దవడుగూరు సిఐ రోషన్, ఎస్ఐ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మలదిన్నె, కొత్తపల్లి, నారాపురం, ధర్మాపురం, సోమనపల్లి, తిమ్మనచెరువు గ్రామాల్లో కవాతు నిర్వహించి ఎన్నికలపై అవగాహన కల్పించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతోనే కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

నార్పల : ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో సాయుధ బలగాలు కవాతు నిర్వహిచాయి. బిఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ధర్మేందర్‌సింగ్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసుస్టేషన్ నుంచి కవాతు ప్రారంభమై మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన కాలనీల గుండా ఎంపిడిఒ కార్యాలయం వరకూ సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

నార్పలలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

30 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో 30, 31 వార్డులతో పాటు ఇతర వార్డు పని చేస్తున్న 30 వార్డు వాలంటీర్లు రాజీనామా చేశారు. కౌన్సిలర్లు ఆసీఫ్ వుల్లా, చిన్నమ్మ, వైసిపి నాయకులు నాగరాజుతో కలిసి సోమవారం మున్సిపల్ మేనేజర్ సుధాకర్‌కు తమ రాజీనామా లేఖలను అందించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతు ప్రతిపక్ష నాయకులు తమను హేళన చేయడం బాధాకరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి మద్దతుగా ప్రచారం చేస్తామన్నారు.

ఇష్టపడి చదవండి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

తల్లిదండ్రులు ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ఇష్టపడి చదవాలని శ్రీసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని దేవాంగ కల్యాణమండపంలో సోమవారం డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ కళాశాలలో అందుతున్న విద్యాబోధన గురించి వివరించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫణికుమార్, డైరెక్టర్ పోలా ప్రభాకర్, డాక్టర్ సుబ్బారావు, బండ్లపల్లి రంగనాథ్, ఎస్‌ఎం అక్రం, రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీసాయిడిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్ బాషా

డ్యాన్సుచేస్తున్న విద్యార్థినిలు

సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

మా భూములను వెనక్కివ్వండి : నిర్వాసితులు

ప్రజాశక్తి-హిందూపురం

పరిశ్రమలు ఎన్ని ఏర్పాటు చేయడానికి సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలా చేయని పక్షంలో తమ భూములను వెనక్కి ఇవ్వాలని రైతన్నలు వేడుకొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతన్నలు హనుమంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు పరిశ్రమలు స్థాపిస్తామని అందరికీ ఉపాధి కల్పిస్తామని1982లో ఏపీఐఐసీ వారు తమ ఆధీనంలో ఉన్న సర్వే నంబర్ 11-1, 11-2 లోని 18.46 ఎకరాల భూమిని తీసుకున్నారన్నారు. భూమిని సేకరించిన కొత్తలో కండసార చక్కెర పరిశ్రమను స్థాపించి కొన్ని రోజులకే దానిని మూసి వేశారన్నారు. ఆ స్థలంలో ఇతర పరిశ్రమలు వస్తాయని, పరిశ్రమలు వస్తే తమ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించామన్నారు. ఆ స్థలంలో ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. అదే స్థలాన్ని ఇప్పుడు రియల్ ఎస్టేట్ గా మార్చి ప్లాట్లు వేసి అమ్మకాలు చేస్తున్నారని వాపోయారు. దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్లు హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చేయకపోవడంతో చిలమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం పైన ఇప్పటికే న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించామన్నారు. అయినప్పటికీ రియల్ మాఫియా వారు వారికి ఉన్న పలుకుబడితో ఆ స్థలంలో ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారని విమర్శించారు. దీనిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు రవీంద్ర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కందికుంటను సన్మానిస్తున్న నాయకులు

కందికుంటకు సన్మానం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణానికి చెందిన వాల్మీకి విద్యాసంస్థల అధినేత, టీడీపీ నాయకులు పివి పవన్ కుమార్ రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా నియమితులయ్యారు. దీంతో సోమవారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటను టీడీపీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఈ పదవి రావటానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జయహో బీసీ

తలుపుల : మండలంంలోని ఓబుల్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీలో జయహెూ బీసీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మండల కన్వీనర్ ముబారక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు కార్యనిర్వాహ కార్యదర్శి వల్లపు గంగరాజు బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డేరంగుల గంగరాజు, హాస్పిటల్ మాజీ చైర్మన్ వీర భార్గవ్ రెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి, రాజగోపాల్ నాయుడు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తలుపుల

కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఎస్. షాన్‌వాజ్‌కు మద్దతుగా సోమవారం తలుపుల మండలంలో ఆపార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ బీసీ రాష్ట్ర సమన్వయకర్త నచ్చు బాలకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఇం టింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి, ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, ఆశ్రప్, బాబా, అరీఫ్, నాగేందర్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన జగన్‌తోనే సాధ్యం

తలుపుల : సంక్షేమ సారధికి మరోసారి పట్టం కట్టాలని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ కోరారు. మండల పరిధిలోని లక్కసముద్రం, కుర్లి పంచాయతీలలో ఆయన సోమవారం మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి ,కుర్లి శివారెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహ్మద్, ఎంపిపి రఫీ నాయక్, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, కుర్లి శివారెడ్డి, నల్లచెరువు మాజీ సర్పంచ్ రవికుమార్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం : చిలకం

ధర్మవరం టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమని నుంచి హిందూపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బికె.పార్థసారథి, ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్యకుమార్‌ను గెలిపించుకునేలా జనసైనికులు పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి హాజరయ్యారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

కొత్తచెరువు రూరల్ : మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎస్పీ వాసుదేవన్, ఆర్డీవో భాగరేఖ ఆదేశించారు. ఈ మేరకు వారు సోమవారం కొత్తచెరువు, బండ్లపల్లి, కేసాపురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించే విధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : జేసీ

ప్రజాశక్తి-హిందూపురం

నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నియమ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై, 25న ముగుస్తుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లను ముందుగానే పరిశీలించుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులు తమ బీ ఫారాలను నామినేషన్ తో పాటు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

తాగునీటి సమస్యను పరిష్కరించండి

గాండ్లపెంట : మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపిపి జగన్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు తమ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీపీ తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ రామునాయక్‌ను ఆదేశించారు. అనంతరం పలువురు సభ్యులు తమ పంచాయతీల పరిధిలో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.లక్ష సాయం

పుట్టపర్తి రూరల్ : శ్రీ సత్య సాయి జిల్లా దిశ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కెవిఎన్ వరప్రసాద్ మూడు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబానికి సోమవారం లక్ష రూపాయల విలువైన కార్పస్ ఫండ్ చెక్కును జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అందజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరప్రసాద్ కుమారుడు సూర్యతేజ , కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సుజాత, సూపరింటెంటెండ్ సరస్వతి, ట్రెజరర్ షౌఖత్ వలి, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

పుట్టపర్తి క్రైమ్ : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు అగ్నిమాపక సిబ్బంది పుట్టపర్తి పట్టణంలోని ప్రధాన కూడలిలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా సహాయక అగ్నిమాపక అధికారి నాగరాజు నాయక్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. పట్టణంలోని జనరల్ ఆసుపత్రి సత్యమ్మ కూడలి వద్ద సిబ్బందితో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.

పెండింగ్ వేతనాలను ఇవ్వండి

పుట్టపర్తి అర్బన్ : మున్సిపల్ కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ అంజయ్యకు సోమవారం నాడు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల వేతనం ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగార్జున, నరసింహులు, రామయ్య, ఇంజనీరింగ్ కార్మికులు రమణ, రమేష్, గణేష్, వెంకటేష్, డ్రెయినేజీ యూనియన్ నాయకులు నాగరాజు, పెద్దన్న, నాగభూషణ, నరసింహులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి రైతుకు గాయాలు

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి రైతు వన్నూరువలి గాయపడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వన్నూరువలి గ్రామంలో మూడెకరాల పొలం కౌలుకు తీసుకుని వరిపంట సాగు చేశారు. ఇందులో భాగంగానే పొలంలో వరికోత యంత్రంతో పంటను కోస్తుండగా ప్రమాదవశాత్తు పైన వెళ్లున్న విద్యుత్ తీగలు వన్నూరువలికి తలిగాయి. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు, బంధువులు పెద్దవడుగూరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సోమవారం వెంగళమ్మ చెరువు నుంచి కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు నీళ్ల రమణ ద్విచక్రవాహనంలో వస్తుండగా పుట్టపర్తి నుంచి మరో ద్విచక్రవాహనంలో వస్తున్న వడ్డే బాలాజీ ఢీకొన్నాడు. ఈ ఘటనలో నీళ్ల రమణకు తీవ్ర గాయాలయ్యాయి. బాలాజీకి స్వల్ప గాయాలు అయ్యాయి.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
మంగళవారం 16 ఏప్రిల్ 2024

కూలీలతో కలసి రాగిపంట కోత కోస్తున్న నందమూరి వసుంధరదేవి

రాగిపంట కోత కోసిన బాలయ్య సతీమణి

ప్రజాశక్తి:- చిలమత్తూరు

హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి మండలంలోని వెంకటాపురం గ్రామ శివారు పొలంలో రాగిపంట కోత కోశారు. ఈ మేరకు ఆమె సోమవారం మూడవరోజు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని మరువకొత్తపల్లి, లక్ష్మీపురం, వెంకటాపురం, వీరాపురం, ఆదేపల్లి, పాతచామలపల్లి, సంజీవరాయినిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై నుంచి ఓటర్లను అభ్యర్థించారు. ప్రధానంగా మహిళా ఓటర్లను కలుసుకొని బాలకృష్ణ ను మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ మేరకు వసుంధర దేవి వెంకటాపురం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో రాగి చేను కోస్తున్న కూలీలను చూసి అక్కడికి వెళ్లారు. కూలీలతో పాటు రాగి చేను కోసి ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ సోదరి లోకేశ్వరి, అల్లుడు భరత్, ఐటి వింగ్ తేజశ్వినితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం : టిడిపి

ప్రజాశక్తి - బుక్కపట్నం

పుట్టపర్తి గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని పాముదుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్ నారాయణస్వామి, మల్లికార్జున, కళ్యాణ్, తిరుపాల్, రామకృష్ణ, రామాంజి, గంగాద్రి, చిన్న మునెప్ప తదితరులు టిడిపిలో చేరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సామకోటి ఆదినారాయణ, వంశీ, రవి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : పుట్టపర్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తరపున మైనార్టీ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని మిట్టపల్లి, మల్లాపల్లి, ఇనగులూరు, గ్రామాలలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మిట్టపల్లి మునఫ్ రహంతుల్లా, మైనార్టీ నియోజకవర్గ నాయకుడు ఆరీఫ్ ఖాన్, మైనార్టీ మండల కన్వీనర్ షాను, నిజాం, పొగాకు షబ్బీర్‌బాషా, గ్రామకమిటీ అధ్యక్షులు సౌదీ నాగరాజు, వాటర్ మెన్ బాషా, ఆశ్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రాష్ట్రంలో అరాచక పాలనను అంతం అందించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి జిల్లా అద్యక్షులు కొల్లకుంట అంజినప్ప అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజినప్పతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ మాట్లాడారు. 2019 ఎన్నికల సమయంలో కొడి కత్తి డ్రామా ఆడిన ముఖ్యమంత్రి ఈ సారి ఎన్నికల్లో గులక రాయి డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. వడ్డేర సామాజిక వర్గానికి చెందిన తనకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడి గా నియమించడం చాలా సంతోషంగా ఉందని అంజినప్ప అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చంద్రమోహన్, మంగేష్, అమర్నాథ్, కౌన్సిపల్ రాఘువేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి : రాష్ట్రంలో వైసీపీకి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం మండలంలోని ఊటకూరు, బసవనహళ్లి, అక్కంపల్లి, దాసరపల్లి, నేతలపల్లి గ్రామాలలో టిడిపి మండల నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఈశ్వరప్ప, ఎస్ఎన్ గోవిందరెడ్డి, ఊటుకూరు అంజనప్ప, లలితమ్మ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి కాలం చెల్లింది : కేతిరెడ్డి



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

అధికారం కోసం ఎంతటి నీచానికైన దిగజారడం, కుట్రలు చేయడం, దాడులు చేయించడం వంటి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబుకు, టీడీపీకి కాలం చెల్లిందని ప్రజాక్షేత్రంలో వారికి పరాభవం తప్పదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్యాచారి, 35వ వార్డు కౌన్సిలర్ చింతా మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ నుండి 125 కుటుంబాలు ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలోకి చేరాయి. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాల గురించి వివరించారు. జగనన్న సిద్ధం బస్సు యాత్రకు ప్రజలనుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఎలాగైన యాత్రను బ్రేక్ చేయాలన్న ఉద్దేశ్యంతో టీడీపీ డైరెక్షన్లోనే జగనన్నపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బ్రహ్మ, చింతా మారుతి, నాయకులు నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, అత్తార్ జిలాన్బాష, పెణుజూరు నాగరాజు, చాంద్‌బాషా, తోపుదుర్తి వెంకటరాముడు. వంట రమేష్, కొత్తశ్రీరాములు, చెన్నంపల్లి తిరుమల, తొండమాల రవి, సాదిక్, అమీర్ బాష, కాళంగి శ్రీన, కత్తి పెద్దన్న, దేవర సూరి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కోట.. పెనుకొండ..!

ఫ్యాక్షన్ కేంద్రంగా గుర్తింపు
కొనసాగిన ఎమ్మెల్యేల హత్యల పరంపర
దశాబ్ధకాలంగా ప్రశాంత వాతావరణం
ప్రజాచైతన్యంతో ఫ్యాక్షన్ దూరం

పెనుకొండకు విజయనగర రాజుల రెండో రాజధానిగా పేరొంది. చారిత్రాత్మకంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న ఈ ప్రాంతం రాజకీయంగానూ చరిత్ర పుటల్లో నిలిచింది. గతంలో పెనుకొండ రాజకీయం అనగానే ఫ్యాక్షన్, హత్యలు, దాడులు గుర్తుకు వచ్చేవి. ఫ్యాక్షన్‌కు మారుపేరైనా ఈ ప్రాంతం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. పెనుకొండ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హత్యకు గురయ్యారంటే ఇక్కడి పరిస్థితులు ఏ స్థాయిలో ఉండేవో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇదంతా గతం ఇప్పుడు ఆ ఫ్యాక్షన్ చరిత్ర దూరం అయ్యింది. ప్రస్తుతం పెనుకొండ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. రాజకీయ విభేదాలు మినహాయించి ఫ్యాక్షన్ భీజం దాదాపు అంతం అయింది.

ప్రజాశక్తి-అనంతపురం

పెనుకొండ ముఖచిత్రం



1952లో పెనుకొండ నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పటి వరకు ఇక్కడ మూడు సార్లు ఉప ఎన్నికలతో కలిపి 18 సార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 19 వ సారి ఎన్నికలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్, కాంగ్రెస్ (ఐ) 6 సార్లు, టిడిపి 10 సార్లు, వైసిపి ఒకసారి విజయం సాధించాయి. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులూ ఇక్కడి నుంచి గెలుపొందారు. నియోజకవర్గం నుంచి పరిటాల రవీంద్ర, ఎస్.రామచంద్రారెడ్డి మంత్రులుగా పని చేశారు.

పెనుకొండలో 'పరిటాల' ముద్ర

పెనుకొండ నియోజకవర్గంతో పరిటాల కుంటుంబానికి విడదీయరాని సంబంధం ఉంది. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఈ నియోజకర్గంలో తనదైన ముద్ర వేసి అత్యధిక సార్లు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వరుసగా నాలుగు సార్లు ఈయన ఎమ్మెల్యేగా గెలుపొంది, ఓ సారి మంత్రిగా పని చేశారు. పరిటాల రవి పెనుకొండ ఎమ్మెల్యేగా కొనసాగుతుండగానే 2005లో ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురయ్యాడు. అప్పట్లో ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. రవి మృతి తర్వాత ఆయన భార్య పరిటాల సునీత రాజకీయ రంగం ప్రవేశం చేశారు. 2006లో జరిగిన ఉప ఎన్నికల్లో ఈమె పెనుకొండ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా పరిటాల సునీత సొంత మండలం రామగిరి రాప్తాడు నియోజక వర్గంలోకి వెళ్లడంతో ఆమె 2009, 2014 ఎన్నికల్లో అక్కడి నుంచి పోటీ చేశారు. ఈ రెండు ఎన్నికల్లోనూ ఆమె గెలుపొందారు. చంద్రబాబు క్యాబినెట్‌లో ఆమె మంత్రిగా పని చేశారు.

ఎమ్మెల్యేల హత్యల పరంపర

పెనుకొండ నియోజకవర్గంలో పని చేసిన ఎమ్మెల్యేల హత్యల పరంపరం 2005 వరకు కొనసాగింది. ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన నలుగురు ఎమ్మెల్యేలు హత్యకు గురయ్యారు. ఫ్యాక్షన్ నేపథ్యంలోనే ఈ హత్యలన్నీ జరగడం గమనార్హం. 1989లో పెనుకొండ నియోజకవర్గం నుంచి సానే చెన్నారెడ్డి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈయన ధర్మవరం పట్టణంలో ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురయ్యాడు. 1991ఉప ఎన్నికల్లో సానే చెన్నారెడ్డి కుమారుడు సానే వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యేగా ఉన్న ఈయన హైదరాబాద్‌లో హత్యకు గురయ్యారు. ఇక పరిటాల రవీంద్ర 2005లో ఎమ్మెల్యేగా ఉండగానే అనంతపురంలో హత్య గావింపబడ్డారు.

పెనుకొండపై బీకే మార్క్

పరిటాల రవీంద్ర కుటుంబం తర్వాత పెనుకొండ నియోజకవర్గంలో బికే పార్థసారధి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009, 2014. ,2019 ఎన్నికల్లో ఈయన వరుస విజయాలు సాధించారు. అంతకుమునుపు ఒక సారి హిందూపురం ఎంపీగా, జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా పనిచేశారు. నియోజకవర్గంలో బలమైన బీసీ కురుబ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఈయనకు గుర్తింపు ఉంది. టిడిపి ఆవిర్భావం తర్వాత ఎస్.రామచంద్రారెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. హిందూపురం పార్లమెంట్ సభ్యునిగానూ ఈయన పనిచేశారు. పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన నిమ్మల కిష్టప్ప రెండు సార్లు ఎంపి గా గెలిచారు. గోరంట్ల నియోజకవర్గంగా ఉన్నప్పుడు నిమ్మల కిష్టప్ప మంత్రిగానూ పని చేశారు.

ఈసారి కొత్త నేతలు పోటీ

2024 ఎన్నికల్లో కొత్తనేతలు బరిలో నిలిచారు. టిడిపి తరుపున సవితమ్మ పోటీ చేస్తున్నారు. వైసిపి తరపున మాజీ మంత్రి ఉషశ్రీ చరన్ బరిలో నిలిచారు. హోరాహోరీగా జరగనున్న ఈ సారి ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందన్న దానిపై నియోజకవర్గ ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

సం॥	ఎమ్మెల్యే	ప్రత్యర్థి
1953	ఎల్ఎన్ రెడ్డి(స్వతంత్ర అభ్యర్థి)	సి. రెడ్డి,(కాంగ్రెస్)
1955	చిదంబర రెడ్డి (కాంగ్రెస్)	ఆదినారాయణ రెడ్డి(సిపిఐ)
1962	నరసిరెడ్డి(స్వతంత్ర)	చిదంబర రెడ్డి(కాంగ్రెస్)
1967	నారాయణ రెడ్డి(కాంగ్రెస్)	నంజిరెడ్డి (స్వతంత్ర)
1972	ఎస్‌డి నారాయణరెడ్డి(కాంగ్రెస్)	గంగుల నారాయణ రెడ్డి(స్వతంత్ర)
1978	యస్. నారాయణరెడ్డి(కాంగ్రెస్ ఐ)	గంగుల నారాయణరెడ్డి (జనత)
1983	యస్.రామచంద్రారెడ్డి(టిడిపి)	గంగుల నారాయణరెడ్డి(స్వతంత్ర)
1985	యస్. రామచంద్రారెడ్డి(టిడిపి)	జి. వీరన్న(కాంగ్రెస్)
1989	యస్.చన్నారెడ్డి (కాంగ్రెస్	యస్. రామచంద్రారెడ్డి(స్వతంత్ర)
1991	యస్.వి.రమణారెడ్డి(కాంగ్రెస్)	(ఉప ఎన్నిక) జి. లింగప్ప(టిడిపి
1994	పరిటాల రవీంద(టిడిపి)	ఎస్.వి. రమణారెడ్డి(కాంగ్రెస్)
1996	॥	ఎస్‌వి. రమణారెడ్డి (కాంగ్రెస్)(ఉప ఎన్నిక)
1999	॥	సుబ్రమణ్యం(కాంగ్రెస్)
2004	॥	భాను మతి(కాంగ్రెస్)
2005	పరిటాల సునిత(టిడిపి)	బి. శ్రీరాములు(కాంగ్రెస్)(ఉప ఎన్నిక)
2009	బికె పార్థసారధి(టిడిపి)	కె.టి.శ్రీధర్ కాంగ్రెస్
2014	॥	ఎం. శంకర నారాయణ(వైసిపి)
2019	ఎం. శంకర నారాయణ(వైసిపి)	బికె పార్థసారధి(టిడిపి)

పెనుకొండ కోటపై ఉన్న కట్టడాలు

ఒక్కటైన గుమ్మనూరు.. జితేంద్రగౌడ్

గుంతకల్లు టిడిపిలో కీలక మలుపు

ప్రజాశక్తి-గుంతకల్లు

గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో కీలక మలుపు చోటుచేసుకుంది. నియోజక వర్గం టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌ను ప్రస్తుత టిడిపి అభ్యర్థి గమ్మనూరు జయరాం కలిశారు. జితేంద్రగౌడ్‌కు టిడిపి అధిష్టానం టికెట్ నిరాకరించడంతో ఆయన అభిమానులు ఇటీవల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టానం పరిస్థితిని చక్కదిద్దేందుకు రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌ను గుమ్మనూరు జయరాంతో పాటు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నారాయణలు కలిశారు. జితేంద్ర గౌడ్ సోదరుడు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ శ్రీనాథ్ గౌడ్ ఆయన తనయుడు మున్సిపల్ కౌన్సిలర్ పవన్ కుమార్ గౌడ్, సునీల్ గౌడ్, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. గుంతకల్లులో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలుపునకు సహకరించాలని మద్దతు కోరారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంతో ముందుకు సాగుదామని కోరారు. దీనిపై స్పందించిన జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా ఉన్న తనకే టికెట్టు ఇస్తారని తన కార్యకర్తలు ఆశించారని తెలిపారు. తనకు టికెట్టు ఇవ్వకపోవడంతో ఆగ్రహానికి గురైన అభిమానులు, కార్యకర్తలు కొంత అసహనాన్ని వ్యక్తం చేశారన్నారు. దశాబ్దాల కాలంగా టిడిపి కోసం తాము ఎంతో కష్టపడ్డామని తెలియజేశారు. టికెట్టు ఇవ్వకపోవడానికి గల కారణాలను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తమతో చర్చించారన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే సముచిత న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధినేత ఆదేశానుసారం గుంతకల్లు నియోజక వర్గంలో టిడిపి జెండా ఎగురవేయడానికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని గుమ్మనూరు జయరాంకు జితేంద్రగౌడ్ హామీ ఇచ్చారు. దీంతో టిడిపిలో గత వారం రోజులుగా నెలకొన్న అసమ్మతి రాగానికి తెరపడింది. అనంతరం గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలను గుమ్మనూరు సోదరులకు జితేంద్ర గౌడ్ పరిచయం చేశారు. అందరినీ కలుపుకుని గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అభ్యర్థి గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాయల్ రామయ్య, సీనియర్ నాయకులు కేశప్ప, మల్లికార్జున, శివన్న తదితరులు పాల్గొన్నారు.

జితేంద్రగౌడ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరాం, సోదరులు

కార్యకర్తలకు అండగా ఉంటా : గుమ్మనూరు

ప్రజాశక్తి-గుత్తి

వచ్చే ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే కార్యకర్తలందరికీ అండగా ఉంటామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ హామీ ఇచ్చారుక. సోమవారం పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు సమస్యలు తాండవిస్తోన్నాయన్నారు. ముఖ్యంగా హంద్రీనీవా ప్రాజెక్టు పథకం నుంచి కృష్ణాజలాలను గుత్తి చెరువుకు వదలకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రమైందన్నారు. మున్సిపాలిటీలో తాగునీటితోపాటు డ్రెయినేజీ సమస్య నెలకొందన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను టిడిపి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలో నాయకులందరూ ఐక్యమై ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. గుంతకల్లులో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేసే సెంటిమెంట్ ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చంద్రబాబు సీఎం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణ, బండారు ఆనంద్, రామచంద్ర యాదవ్, చిన్న రెడ్డి యాదవ్, ఎస్ఎం.భాష,ఎ. నరసింహులు, ఎన్.సుధాకర్‌నాయుడు, సుంకన్న, పి.సుధాకర్, పి.ప్రభాకర్, జనసేన నాయకులు పాటిల్‌సురేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

పట్టణంలోని చెర్లోపల్లి కాలనీలో వైసిపి నాయకులు, రజక సంఘం మండల అధ్యక్షులు టి.సురేష్‌బాబుతోపాటు కాలనీకి చెందిన పలువురు యువకులు సోమవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఉప్పరగేరిలో పలువురు టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె.గోవిందు, టిడిపి నాయకులు బోయ వేణు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

40 కుటుంబాలు టిడిపిలో చేరిక

పామిడి : స్థానిక 4వ వార్డు ఇన్‌ఛార్జి రవి సమక్షంలో 40 కుటుంబాలు సోమవారం టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరామ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, జింకల సంజీవకుమార్, గౌస్, స్టేషన్ సుంకిరెడ్డి, బొమ్మ మోహన్, నల్లబోతుల శీన, సుంకప్ప, కొట్టాల సూర్యనారాయణ, కొండాపురం శీన, మధు, కొండాపురం రామాంజి, రంగస్వామియాదవ్, అనుంపల్లి సుంకప్ప, అనుంపల్లి శివ, నిమ్మకాయల శీన, నిమ్మకాయల ప్రసాదు, కొట్టాల ఓబులేసు, చంద్ర ఆచారి, కొండాపురం రవి, సుంకిరెడ్డి, దేవరపల్లి అర్జున్, అనుంపల్లి శీన, రమేష్‌నాయక్, అరవ భీముడు, తదితరులు పాల్గొన్నారు.

సానుభూతికోసం దాడి డ్రామాలు : కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రజల్లో సానుభూతి సంపాదించుకోవడానికి వైసిపి నాయకులు దాడి డ్రామాలకు తెరలేపారని కదిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం కదిరి రూరల్ మండలం అలిపూర్ తండా, ముత్యాల చెరువు, వరిగి రెడ్డి పల్లి. కట్టేల తండా, కొండమనాయునిపాలెంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తండావాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కందికుంటకు ఏకరువు పెట్టుకున్నారు. కందికుంట మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లో సానుభూతి సంపాదించుకునేందుకు డ్రామా రాజకీయాలకు తెరలేపారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసిపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశవులు, అనిల్ కుమార్, నాగురి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు హరి, గంగులప్ప, తిరుపాల్ యాదవ్, చంద్రనాయక్, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

వృద్ధుడితో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్